


నేటి దినపత్రిక
19 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా




# మహాద్భుతంగా కుంభాభిషేకం

- దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లుండాలి
- అత్యున్నత ప్రమాణాలతో సౌకర్యాల కల్పన
- మూడు రోజుల ఆధ్యాత్మిక శోభతో సామాన్య భక్తులకే పెద్దపీట
- సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, మార్చి 03, మేజర్ న్యూస్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక మహోత్సవాన్ని మహాద్భుతంగా నిర్వహిద్దామని, దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవిక శక్తి పునరుద్ధరణకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో పవిత్ర క్రతువైన కుంభాభిషేక కార్యక్రమాలపై చర్చించి.. భక్తులకు చేస్తున్న, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు లక్ష చొప్పున, మూడో రోజున 1.5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశ ముందనే అంచనాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముందన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ క్యూలైన్లతో పాటు అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించి పాయింట్లలో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగతో పాటు పులిహోర వంటి ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో మిగతా 2లో...

నేడు మాదిగల తొలి బోనంకి

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



పెనుగంచిప్రోలు, మార్చి 3, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా కొన్ని దశాబ్దాలుగా చింతయ్య మాదిగ వారసత్వాన అమ్మవారికి తొలి బోనం మాదిగలే సమర్పించడం ఆనవాయి తీగా వస్తుంది. బుధవారం సాయంత్రం 4 గంటలకు పెనుగంచిప్రోలులో జరుగు మాదిగల తొలి బోనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొని అమ్మవారికి తొలి బోనం సమర్పించను న్నారు అని తెలియజేస్తూ ఈ చారిత్రక సనాతన సాంప్రదాయ కార్యక్రమాన్ని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాదిగ కుల పెద్దలు, ప్రజలు, భక్తులు, రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలిపింది.



# పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి

- సుమారు 15 టన్నుల బియ్యం స్వాధీనం
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ
- ఒక్క బియ్యపు గింజ పక్కదారి పట్టినా సహించేది లేదని హెచ్చరిక 2





డ్రోన్ కెమెరాల నిఘా నీడలో...

## నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు

- ప్రజా రోగ్యాలను పాడుచేసే నాటుసారా తయారీకి పాల్పడినా, సహకరించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు
- కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు 2

ఏపీఎల్ 2026 సీజన్ -5 నిర్వహణకు

# ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు




- ఏసీఏ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో జరిగిన ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్ 2



## డ్రోన్ కెమెరాల నిఘా నీడలో...

# నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు

**ప్రజా రోగ్యాలను పాడుచేసే నాటుసారా తయారీకి పాల్పడినా, సహకరించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు**

**కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** మారుమూల ప్రాంతాలలో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తూ,ఎంతోమంది అమాయక ప్రజల జీవితాలను కాలరాస్తున్న నాటుసార ఆనవాళ్లు జిల్లాలో ఏ మూలా కనపడకూడదన్న జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు నిఘా ను పటిష్టం చేసి ఎక్కడికి అక్కడ దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడిలో ప్రధాన భూమిక పోషిస్తున్న డ్రోన్ కెమెరాలతో సర్వేలెన్సును మరింత పెంచి డేగ కళ్ళతో కంటికి కనబడని మారుమూల ప్రాంతాలలో నాటు సారా తయారు చేస్తున్న గుర్తులు కల్పించిన తక్షణమే అక్కడ ప్రత్యక్షమై నాటు సారా స్థావరాలను ధ్వంసం చేయటమే కాక కేసులు నమోదు చేస్తున్నారు కృష్ణాజిల్లా పోలీసులు. డ్రోన్ కెమెరా సర్వేలెన్సులో భాగంగా మంగళవారం కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలోని నిడమర్రు గ్రామ పరిధిలోని మడ అడవుల్లో నాటు సారా తయారీకి పాల్పడుతున్నారని గుర్తించి వెంటనే సంబంధిత సమాచారం కృత్తివెన్ను పోలీసు వారికి అందజేయగా, కృత్తివెన్ను ఎస్ఐ ఎ.పైడి బాబు సిబ్బందితో కలిసి రహదారి మార్గం లేని ఆ స్థావరానికి పడవ లో ప్రయాణం చేసి, ఆ ప్రాంతానికి చేరుకోగా పోలీసు వారి రాకను గమనించి సారా తయారీకి పాల్పడుతున్న వ్యక్తులు అక్కడినుండి పరారవ్వగా, 40 లీటర్ల నాటు సారాను, తయారీకి ఉపయోగించే వస్తువులు, ప్లాస్టిక్ డ్రమ్ములు సీజ్ చేసి, 1000 లీటర్లకు పైగా బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగింది.ప్రజారోగ్యాలను పణంగా పెట్టి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఎవరైనా నిషేధిత నాటు సారాను తయారు చేయాలని చూస్తే అది ఎంత మారుమూల ప్రాంతమైన మీ ఆటలు కట్టించడానికి కనపడని డేగ కన్నుతో సిద్ధంగా ఉన్నామని, అలా తయారికి పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని ఈ దాడులు నిరంతరంగా జరుగుతాయని ఎస్పీ తెలిపారు.

# మహాద్భుతంగా కుంభాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)



పాటు సెక్టార్ల వారీగా అధికారులు, సిబ్బంది బృందాలను నియమించాలని సూచించారు. వైద్య సేవల శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తో పాటు ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను కూడా క్రియాశీలం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**భక్తుల భద్రతకు భరోసా : సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు భక్తుల భద్రతకు భరోసాకల్పిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. డ్రోన్లు, సీసీ టీవీలు, ఏఐ కెమెరాలు వంటి సాంకేతికతను వినియోగిస్తామని.. పార్కింగ్, ట్రాఫిక్‌నిర్వహణతో పాటు క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రణాళికాయుతంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరక్కుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**దసరా ఉత్సవాల స్ఫూర్తితో: వీఎంసీ ధ్యానచంద్ర**

భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని, దసరా ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలను చిన్న ఇబ్బంది కూడా లేకుండా విజయవంతంగా నిర్వహించిన స్ఫూర్తితో కుంభాభిషేక మహోత్సవాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి పనిచేయనున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తెలిపారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్.. కుంభాభిషేక విశిష్టత, మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు, భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి జరిగే యాగశాల ప్రవేశం దగ్గరి నుంచి 8వ తేదీన ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేకం క్రతువు వరకు కార్యక్రమాలను వివరించారు. పవిత్ర కార్యక్రమం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి కరకమలములతో జరుగుతుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవ ప్రజాప్రతినిధులు కూడా మహోత్సవానికి హాజరవుతారని.. ఈ నేపథ్యంలో కలెక్టర్ వారి సారథ్యంలో సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మూడు రోజుల పాటు టికెట్లు లేకుండా ఉచిత దర్శనాలు ఉంటాయని, అదేవిధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నేపథ్యంలో అంతరాలయం దర్శనంతో పాటు ఆర్జిత సేవలను రద్దు చేయడం జరుగుతుందని ఈవో వీకే శీనానాయక్ వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, ఆలయ ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి..



**ఎన్‌టీఆర్ జిల్లా (వీరులపాడు) మేజర్ న్యూస్ :** సోమవారం అర్ధరాత్రి వరకు పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారుల సంయుక్త బృందం జరిపిన విస్తృత తనిఖీల్లో భాగంగా వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో ఆకస్మికంగా దాడి నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. ఈ దాడిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించినట్లు తెలిపారు. కాజా సత్యనారాయణకు చెందిన గోదాంలో సుమారు15 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సీజ్ చేసిన 295 బస్తాల రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యలు నిమిత్తం కంచికచర్ల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు చెప్పారు. అదేవిధంగా స్వాధీనం చేసుకున్న 8 వాహనాలను వీరులపాడు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని.. నివేదికల ప్రకారం సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదల కోసం ఉద్దేశించిన నిత్యావసర సరుకుల అక్రమ మళ్లింపును ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, ఒక్క బియ్యపు గింజా పక్కదారి పట్టడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిరంతర తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో డీఎస్వో పి.వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ లు బి.రామకృష్ణ, సీహెచ్ సుమతి, ఆర్ఐ కె.కిషోర్, స్థానిక వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా ఏపీఎల్ 2026 సీజన్ -5 నిర్వహణకు ఏర్పాట్లు




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -5 ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు తెలిపారు. విజయవాడ పటమటలోని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజన్‌లో పాల్గొననున్న 7 జట్ల ఓనర్స్ హాజరై ఏపీఎల్ సీజన్-5 నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగరావు మాట్లాడుతూ....గత సీజన్ కంటే భిన్నంగా, ఘనంగా ఏపీఎల్ సీజన్-5 ఉంటుందన్నారు. సీజన్ విజయవంతంకు క్రీడాకారులు ఎంత ముఖ్యమో జట్ల యజమానులు కూడా అంతే ముఖ్యమని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ భావిస్తోందన్నారు. గత సీజన్ వరకు మ్యాచ్‌లు విశాఖపట్నంకు మాత్రమే పరిమితం కాగా, ఈ సీజన్‌లో విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో సైతం మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సీజన్-5లో మ్యాచ్‌లు జరిగేందుకు వీలుగా రూ.35 కోట్లతో మంగళగిరి స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. మ్యాచులు జరిగే ప్రతి స్టేడియంలోనూ వేలాది మంది కూర్చుని మ్యాచ్‌లను చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత సీజన్‌లో ఏపీఎల్ సాంగ్‌కు విశేష ఆదరణ లభించిందని, ఏపిఎల్ అంటే ప్రతి ఒక్కరికీ తెలిసే వీలు కలిగిందన్నారు. గ్రామీణ స్థాయిలో కూడా క్రికెట్ క్రీడాకారులకు దోహదపడేలా ఈ ఏడాది సీజన్ ఉండబోతోందని తెలిపారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో క్రికెట్ బలపడటానికి ఏపీఎల్ దోహదపడుతుందన్నారు.. క్రీడాకారులకు మేలు జరిగేలా క్రీడాకారుల ఆక్షన్ అమౌంట్‌ను కూడా రూ.45 లక్షల నుంచి 55 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత సారి కంటే ముందుగానే ఈ దఫా సీజన్ ప్రారంభం అవుతుందని, సీజన్-5 మ్యాచ్‌లు జూన్‌లో ఉంటాయన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) మాట్లాడుతూ...ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) 2026 సీజన్ ఏ విధంగా విజయవంతంగా నిర్వహించాలననే దానిపై సమావేశం జరిగిందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏపీఎల్ ప్రభావం ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఏర్పాట్లు చేసామని తెలిపారు. గతసారి విశాఖపట్నంకి ఏపీఎల్ పరిమితమైందనీ, ఈసారి ఆ విధంగా కాకుండా విశాఖపట్నం తో పాటుగా రాజధాని అమరావతి ప్రాంతమైన మంగళగిరి, కడప స్టేడియం లలో మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు. రానున్న కాలంలో ఏపీఎల్ ప్రధాన కార్యాలయం మంగళగిరి క్రికెట్ స్టేడియం కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఏపీఎల్ సీజన్ మ్యాచ్‌ల నిర్వహణకు మంగళగిరి స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామనీ, రెండు నెలల వ్యవధిలో స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. కడప స్టేడియంలో సైతం చిన్నచిన్న పనులు పూర్తిచేసి ఈ సీజన్ ఏపీఎల్ మ్యాచులు అక్కడ జరిగేలా చూస్తామన్నారు. రూరల్ క్రికెట్ అనే నినాదంతో పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఆ క్రమంలో కాకినాడ, భీమవరం, అనంతపురం లలో కూడా క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్లు జరిగేలా స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు తరహాలో విజయవాడ మూలపాడు స్టేడియంను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈసారి ఏపీఎల్ సీజన్ ప్రిపరేషన్ మ్యాచ్లను సైతం అన్ని ప్రాంతాలలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఏసీఏ కార్యాచరణ రూపొందించిందన్నారు. అందుకు నాందిగా జరుగుతున్న ఏపీఎల్ సీజన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎల్ పై మీడియా అవగాహన కల్పిస్తే గ్రామీణ పేద క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంగళగిరి, కడపలలో కూడా జోనల్ మ్యాచ్‌లు కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ...ఏపీఎల్ సీజన్ నిర్వహణ గురించి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 7 టీంల యజమానులతో జరిగిందని తెలిపారు. ఏపీఎల్ సీజన్ విశాఖ, మంగళగిరి, కడప స్టేడియాలలో జరుగుతుందన్నారు. సీజన్లో పాల్గొనే క్రీడాకారుల ఆక్షన్ ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. జూన్ 3వ తేదీ సీజన తొలి మ్యాచ్ మంగళగిరిలో జరుగుతుందన్నారు. జూన్ 28న విశాఖపట్నంలో ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈసారి డొమెస్టిక్ జిల్లా మ్యాచులను రెండు నెలలు ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారుల ఆక్షన్ ఏప్రియల్ 25న ఉంటుందని తెలిపారు. ప్రతిభను క్రీడాకారుల ను ఎంపిక చేసి ఏపీఎల్ నిర్వహిస్తామని, ఈసారి ఏపీఎల్ లో ఐపీఎల్ మ్యాచ్లలో ఆడిన నితీష్ రెడ్డి వంటి వారు కూడా ఓ జట్టులో ఆడతారని తెలిపారు. ఏపీఎల్ పూర్తయ్యే వరకు ప్రతి జట్టుకు రిటైర్డ్ పోలీస్ అధికారిని ఎతిక్ ఆఫీసర్గా పెడుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో.... భీమవరం బుల్స్ టీం ఓనర్ కె. శివనాద్, ఐసిఏ సభ్యులు వైయస్ రంగనాథ్, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంత్, తుంగభద్ర వారియర్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్, విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ యజమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒకే బైక్‌పై నలుగురు.!

## నిర్లక్ష్యానికి హద్దులు లేవు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రధాన రహదారిపై నలుగురు స్కూల్ మైనర్లు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన ఘటన నగరంలో తీవ్ర సంచలనానికి గురిచేసింది. 18 సంవత్సరములు నిండితే కానీ, ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేయకూడదు. కానీ కొంతమంది తల్లిదండ్రుల అతి గారాభం వల్ల, పిల్లల అత్యుత్సాహం వల్ల భవ్యమైన వారి జీవితం పెడ త్రోవ పడుతోంది. తల్లిదండ్రులకు చెప్పి కొంతమంది తల్లిదండ్రులకు చెప్పక,ఇలా ద్విచక్ర వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. పైగా లెక్కకు మిక్కిలిగా ద్విచక్ర వాహనంపై ఎక్కుతున్నారు. ముఖ్యంగా రేష్ డ్రైవింగ్ నగరంలో ఇటీవల ఎక్కువైంది. హెల్మెట్‌లు లేకుండా, ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి రహదారిపై నిర్లక్ష్యంగా ప్రయాణించిన ఈ దృశ్యం ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనం నడపడం చట్ట విరుద్ధం. ద్విచక్ర వాహనంపై వాహన చోదకునితో బాటు మరొకరికి మాత్రమే కూర్చుని ప్రయాణించే అనుమతి ఉన్నప్పటికీ, నలుగురు కలిసి ప్రయాణించడం చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘించినట్లే కదా! ఇది కేవలం నిబంధనల ఉల్లంఘనే కాదు. ప్రాణాలతో చెలగాటం ఆడడమే. దీనికి తోడు నగరంలో కొంతమంది మైనర్లు, కాలేజీ యువత విచ్చలవిడిగా అతివేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల, వారికే గాక, సక్రమంగా రహదారి వెంట ప్రయాణం చేసే వారికి కూడా పెను ప్రమాదం పొంచి ఉంటోంది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం,పాఠశాలల పర్యవేక్షణ లోపం వంటి అంశాలే ఇలాంటి ఘటనలకు కారణమవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. చిన్న వయస్సులోనే చట్టాలను ధిక్కరించే ధోరణి పెరగడం సమాజానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మైనర్లకు వాహనాలు అందిస్తున్న తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు భద్రతా విషయంలో ఇకపై ఎలాంటి రాజీ ఉండకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా, ప్రమాదం జరగకముందే మేల్కోవడం మంచిది కదా! నిండైన, మెండైన జీవితానికి రేష్ డ్రైవింగ్ అడ్డంకి కాకూడదు.అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలి,అనే సంకల్పంతో ముందడుగు వేస్తే అంతా సుభిక్షంగా ఉంటుంది. అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.!




## 'ద వన్ అండ్ వోన్లీ'ని ఆవిష్కరించిన బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** తరతరాల కోసం విజయ ఆలోచనను మెరుగు పరిచిన సాంస్కృతిక దిగ్గజం బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, తమ కొత్త కాంపైన్ 'ద వన్ అండ్ ఓన్లీ'ను ఆవిష్కరించింది. కొత్త కాంపైన్ ముగ్గురు నాయకులతో చిత్రీకరించబడింది. అవంతి నాగ్ రథ్, కిరణ్ దీప్ చహల్, మహికా శర్మ.. ప్రతి ఒక్కరు బ్రాండ్ భిన్నమైన రూపాన్ని ప్రదర్శిస్తారు. అవంతి తన నిర్భయమైన ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వంతో అందాన్ని ప్రకాశింపచేస్తుంది. అందరూ ఎంతోమంది సమానులతో నిండిన ఆశావహ ప్రపంచంలో కిరణ్ దీప్ తన ఆకర్షణీయమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన ఉనికితో కోరికను కలిగిస్తుంది. మహీకా ప్రశాంతమైన ఆరాధన, నిశ్శబ్దమైన సొగసుదనంతో ఆశ్చర్యాన్ని ప్రేరేపిస్తుంది. కాబట్టి బ్రాండ్ అదే శ్రేణిలో తక్కిన వారి కంటే మెరుగైన నాణ్యతతో వారి చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరిని లోపరహితంగా ఆజ్ఞాపిస్తుందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా పేర్కొన్నారు.

## వేర్వేరు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పసుమర్రు గ్రామంలో నల్లగుంట సాంబశివరావు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారి గృహమునకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అదే గ్రామంలో జుజ్జవరపు రాణి ఇటీవల మృతి చెందగా వారి గృహానికి కూడా వెళ్లి చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## అక్రమ మట్టి తవ్వాకాలను అడ్డుకున్న కొత్తూరు తాడేపల్లి గ్రామస్తులు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి వేమవరం గ్రామ పరిధిలో సుమారుగా 450 ఎకరాలు వున్నాయి. మట్టి తావ్వకాల వల్ల నష్ట పోతున్న మామిడి రైతులు పోలవరం కుడి ప్రధాన కాలువకు ఇరువైపులా మామిడి తోట లు ఉన్నాయి. విపరీతంగా మట్టి లారీలు తిరగటం వల్ల దుమ్ము వల్ల మామిడి రైతులకు భారీ దుమ్ము ధూళి వల్ల నష్టం వాటిల్లుతుందని చెప్పి న వినటం లేదని గ్రామ స్థులు మట్టి లారీలను ఆపేశారు. ఈ మట్టి తవ్వాకాలను కొత్తూరు తాడేపల్లి తెలుగుదేశం నాయకులు,, రైతులు మెండెం జమలయ్య, కొత్తపల్లి పూర్ణ,గరిమెళ్ల రాంబాబు,గరిమెళ్ల అనిల్, చింతా సుధాకర్, సింహాద్రి రామోజీ, వెంకటనారాయణ, శివ పాల్గొన్నారు.

## సురక్ష కన్వీనర్ నరసయ్యకు జైలుశిక్ష

**- నాలుగు నెలల సాధారణ జైలు**
**- రూ.4లక్షల ఫైన్ - తీర్పు ఇచ్చిన కోర్టు**

**విజయవాడ మేజర్ న్యూస్ :** చెక్కు బౌన్స్ కేసులో ఎన్ టీ ఆర్ జిల్లా సురక్ష కన్వీనర్ కుదరవల్లి వెంకట నరసయ్యకు జైలు శిక్ష విధిస్తూ విజయవాడ ఐద వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మంగళవారం తీర్పు చెప్పారు. నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.4 లక్షల పెనాల్టీ విధిస్తూ తుది తీర్పు వెలువరించారు. విజయవాడ అశోక్ నగర్‌కు చెందిన గోగినేని వెంకటేశ్వరరావు 2020లో కుదరవల్లి వెంకట నరసయ్యకు రూ.5లక్షల 65 వేల అప్పుగా ఇచ్చారు. దీనికి సంబంధించి కుదర వల్లి వెంకట నరసయ్య రూ.5 లక్షల 65 వేలకు చెక్కు ఇచ్చారు. ఈ చెక్కును బ్యాంకులో వేయగా రిటన్ అయింది. దీనిపై గోగినేని వెంకటేశ్వరరావు కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపి, తర్వాత సాక్షాదారాలను పరిశీలించిన తర్వాత కుదరవల్లి వెంకట నరసయ్యకు నాలుగు నెలల సాధారణ జైలు, నాలుగు లక్షల రూపాయలు పెనాల్టీ విధిస్తూ తుది తీర్పు ఇచ్చారు.పెనాల్టీ 4 లక్షలు చెల్లించకపోతే అదనంగా రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కుదరవల్లి వెంకట నరసయ్య మీద ఇదే తరహాలో వివిధ కోర్టులో కేసులు ఉన్నట్లు సమాచారం.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం



**పామర్రు మేజర్ న్యూస్ :** "ప్రగతి పథంలో మన పామర్రు" కార్యక్రమంలో భాగంగా పామర్రులో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రజల నుండి నేరుగా వారి వ్యక్తిగత, సామాజిక సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల నుండి అందిన అర్జీలను పారదర్శకంగా పరిశీలించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తనను శాసనసభ్యునిగా గెలిపించడం ద్వారా తనపై పెట్టుకున్న నమ్మకానికి విఘాతం కలగకుండా వారి విశ్వాసానికి తగినట్టుగా బాధ్యతాయుత పరిపాలన అందించడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొత్తం 16 సమస్యలు నమోదు కాగా, వాటిలో 9 సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు. మిగతా ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని కుమార్ రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సివిఎపి టీమ్ సభ్యులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట పురపాలక సంఘం - ఎన్టీఆర్ జిల్లా,**

**ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు**

Roc.No.45/2025/E1, Dt:02.03.2026

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిదిలో 2 పనులకు గాను సాధారణ నిధులతో రూ. 32.30 లక్షల తో కాంపౌండ్ వాల్ మరియు సి.సి. రోడ్డు నిర్వహణ , $15^{th}$ FC 2023-24 ,$2^{nd}$ Installment నిధులతో రూ. 29.00 లక్షల తో Beatification మరియు పార్క్ డవలప్ మెంట్ & $15^{th}$ FC 2024-25 ,$1^{st}$ Installment రూ. 87.57లక్షలతో సి.సి. రోడ్లు, సి.సి కల్వర్టు మొదలగు పనులకు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను ది.04.03.2026వ తేది నుండి ది.10.03.2026వ ఉదయం గం.11.00 నుండి మద్యాహ్నాం 3.00 వరకు వరకు https://tender. apeprocurement. gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

-/Sd
Commissioner,
Jaggayyapet Municipality.



## గ్రహణం సందర్భంగా దేవాలయాలు మూసివేత

**మొవ్వ మేజర్ న్యూస్:** చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం మండలంలో దేవాలయాలను ఆలయ అర్చకులు మూసివేశారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కొనసాగే ఈ గ్రహణం సందర్భంగా ఉదయం 10 గంటలకు పూజాది కార్యక్రమాలు ముగించిన అనంతరం దేవాలయాలను మూసివేశారు. కూచిపూడి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం పాలకమండలి సభ్యులు కావూరి భానుమూర్తి, జోశ్యుల నాగ జగన్మోహన్ రావు, భాగవతులసీతారామారావు ఆధ్వర్యంలో అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ పెనుమూడి సతీష్ కుమార్ తాళాలువేశారు. బుధవారం ఉదయం సంప్రోక్షణతో దేవాలయం తెరుస్తామనిఅర్చకులు తెలిపారు. మండలంలో కూచిపూడి (రామాలయం), పెదపూడి, చినముత్తేవి, అయ్యంకి, నిడుమోలు, కాజ, కోసూరు, వేములమడ, పెదముత్తేవి, మొవ్వ పాలెం, మొవ్వ, గూడపాడు, భట్ల పెనుమర్రు, బార్లపూడి, పెడసనగల్లుగ్రామాలలోని దేవాలయాలు గ్రహణం సందర్భంగా మూసివేశారు.


## చంద్రగ్రహణం సందర్భంగా మూతబడిన దేవాలయాలు



**పామర్రు మేజర్ న్యూస్ :** చంద్రగ్రహణంను పురస్కరించుకుని మండలంలోని దేవాలయాలు మంగళవారం మూతపడ్డాయి. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం 10 గంటలకు దేవాలయాలను మూసివేశారు. సాయంత్రం చంద్రగ్రహణం పూర్తయ్యాక శుద్ధి కార్యక్రమాల అనంతరం బుధవారం ఉదయం నుండి తిరిగి భక్తులకు దర్శనాలు ఉంటాయని ఈ సందర్భంగా అర్చకులు తెలిపారు. మండల కేంద్రమైన పామర్రులోని దేవాలయాలతో పాటు మండల పరిధిలోగల వివిధ గ్రామాల్లోని దేవాలయాలు అన్నీ చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు.

## విశ్వనాధపల్లి నాంచారమ్మ ఆలయం మూసివేత







**కోడూరు మేజర్ న్యూస్ :** చంద్రగ్రహణం కారణంగా విశ్వనాధపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయం తలుపులను మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మూసి వేయడం జరిగింది. గ్రహణం తరువాత సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం రాత్రి 9 గంటలకు అమ్మవారి దర్శనానికి భక్తులకు అనుమతిస్తున్నట్లు, ఆలయ ఈవో టీ వీ వి మోహన్ రావు, తెలిపారు. ఆలయ ప్రధాన జాతర నేపథ్యంలో గుంటూరు ప్రకాశం జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని తిరుగు ప్రయాణం అవుతున్నారు.

## ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థి



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నల్లకుంట వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయంకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి శోభుల సాయి శశివర్ధన్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవార్డు ద్వారా ప్రభుత్వం అందించే పదివేల రూపాయలతో ప్రాజెక్టును తయారు చేసి సైన్స్ ప్రదర్శనలో ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ కిరణ్ జ్యోతిర్మయి, సైన్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అభినందించారు.

# దేవాలయ అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**జగ్గయ్యపేట, మార్చి 04, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుకి గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని, అర్చకు లపై దాడి చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు ఈ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను స్పందిస్తూ, సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అర్చకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయాల పరిరక్షణ, అర్చకుల గౌరవ రక్షణ విషయంలో పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం పెద్దలు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన అర్చకులు

**జగ్గయ్యపేట, మార్చి 03, మేజర్ న్యూస్ :** పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కి గాయత్రి బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు దేవాలయ అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేపించాలని ఆయనకి వినతి పత్రం అందచేశారు. పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యానికి నిరసనగా, అలాగే దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని, అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ దేవాలయ అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయ ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అర్చకుల గౌరవం, దేవాలయ పరిరక్షణకు ఎలాంటి లోటు లేకుండా కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం






**పెనుగంచిప్రోలు, మార్చి 03, మేజర్ న్యూస్ :** మండలంలో, కొల్లికుళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో ప్రజల్లో గందరగోళం ఏర్పడిందని, భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిందని విమర్శించారు. ఇప్పుడైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ, భూ యజమానులకు న్యాయ పరిరక్షణ కల్పిస్తోందని తెలిపారు. రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలు ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో పెనుగంచిప్రోలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 487,572 (4 లక్షల 87 వేల 572) రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిలికానాంధ్ర సంజీవనిలో రక్తదాన శిబిరం



**మొవ్వ మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ, కూచిపూడి రోటరీక్లబ్, కూచిపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్త సహకారంతో రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలులో భాగంగారక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. సుభాకర్ ప్రారంభించారు.ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 23 మంది రక్తదానం చేయడమైనది. ఈకార్యక్రమంలో కూచిపూడి యస్.ఐ సి.హెచ్ సురేష్, పామర్రు- 2యస్.ఐ వారి సిబ్బంది, ఇండియన్ రేడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ భవిరి శంకర్నాథ్, మండల శాఖ ఛైర్మన్ బి.వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జె. హనుమకుమార్,సాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.శివరామయ్య, పోలీస్ సిబ్బంది,పాగోలు రమేష్ బాబు, కోనేరు లక్ష్మణ్, చెరుకు నాగమల్లేశ్వరరావు., కోపూరి శ్రీనివాస్, కత్తిక రామాంజనేయులు.,జి. సాయి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెమలి వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాను





స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ శివనాథ్ దంపతులు

**గంపలగూడెం, మేజర్ న్యూస్ :** నెమలి వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి మహోత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మూడో రోజు సోమవారం రాత్రి నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులకు ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు, స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తుల మధ్య కూర్చొని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయని, స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. వేణుగోపాలస్వామి కొలువైన నెమలి ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆ వేణుగోపాలస్వామిని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు. నెమలి వేణుగోపాలస్వామి ఆలయాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న కాలంలో ఆలయానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మహోత్సవాలు ముగిసిన అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని అర్చకులు కన్నుల పండుగలా నిర్వహించారని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పునీతులయ్యారని చెప్పారు. ఉత్సవాలను పురస్కరించుకుని సమగ్ర ఏర్పాట్లు చేసిన ఆలయ పాలకమండలి ధర్మకర్తలు, అర్చకులు, అధికారులకు ఎంపీ శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికతో నిర్వహించాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికతో నిర్వహించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం సాయంత్రం చల్లపల్లిలోని మండల జనసేన పార్టీ కార్యాలయంలో ఉద్యమి సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదు చురుకుగా నిర్వహించాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న సాధకులు ప్రణాళిక రూపొందించుకొని లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ ఎస్సీ నాయకులు రాయవరపు నాంచారయ్య తన సభ్యత్వం ఎమ్మెల్యే చేతులమీదుగా రెన్యూవల్ చేయించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టౌన్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు ఉరిమి మణికాంత్, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, పార్టీ నాయకులు అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ), మడమల రంజిత్ కుమార్, సూదాని పూర్ణ, గోళ్ళ ప్రసాద్, గంగిశెట్టి బాబు రాజేంద్ర, మట్టా చిన్నా, షేక్ నసీం ఘోరీ, పసుపులేటి రవికుమార్, మిరియాల జితేంద్ర, రాయవరపు నాంచారయ్య, పసుపులేటి శ్రీను, సిద్దినేని రామాంజనేయులు పాల్గొన్నారు.

# కెడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో రూ.4 కోట్ల రుణాల పంపిణీ



## మూడు కొత్త బ్రాంచ్‌ల ప్రకటనతో గ్రామీణాభివృద్ధికి నూతన దిశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీఐఐసీ కాలనీ, కోగంటి రామ తులసమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కెడీసీసీ బ్యాంక్) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, రైతులకు మొత్తం 4 కోట్ల రుణాలను మాజీ మంత్రి, కెడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘురాం మాట్లాడుతూ, రెడ్డిగూడెం, శీలక్ష్మీపురం, వెల్లటూరు ప్రాంతాల్లో మూడు కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామీణ ప్రజలకు పెద్ద వరమని, ఇకపై రైతులు, మహిళలు నగరాలకు వెళ్లకుండా తమ గ్రామాల్లోనే బ్యాంకింగ్ సేవలు పొందగలరని తెలిపారు. సహకార రంగాన్ని గ్రామాల దాకా విస్తరించడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. డ్వాక్రా ఉద్యమాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థిక స్వావలంబనకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలే ఈరోజు మహిళా సంఘాల విజయగాథకు కారణమని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, పశుపోషణ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముందుకు సాగేందుకు ఈ రుణాలు దోహదపడతాయని తెలిపారు. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది, మహిళ బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే సందేశాన్ని ఆయన స్పష్టంగా వెల్లడించారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు మాట్లాడుతూ, కెడీసీసీ బ్యాంక్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కొత్త బ్రాంచ్‌ల ప్రారంభం వల్ల స్థానికంగా డిపాజిట్లు, పంట రుణాలు, స్వయం ఉపాధి రుణాలు మరింత సులభంగా అందుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సాధికారత, రైతు సంక్షేమం, పారదర్శక పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సహకార శక్తి, మహిళా శక్తి, రైతు శక్తి సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేస్తూ, ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సంకల్పంతో కెడీసీసీ బ్యాంక్ ముందుకు సాగుతోందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మినేని ప్రసాద్, మాజీ హుడా చైర్మన్ తూమాటి ప్రేమ్ నాథ్ కెడీసీసీ సీఈఓ శ్యాం మనోహర్ ఏపీఐఐసీ కాలనీ అధ్యక్షులు పాతూరి సాంబశివరావు, స్థానిక పెద్దలు వకపట్ల గోపాలకృష్ణ (నాని), పామర్తి కిషోర్ బాబు, కోడూరు ఆంజనేయ వాసు, గొల్లపూడి నాగేశ్వరరావు, కెడీసీసీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమి సభ్యత్వంపై సమీక్షా సమావేశం

**జనసైనికులందరికీ ఆహ్వానం... సామినేని ఉదయభాను.**



**జగ్గయ్యపేట, మార్చి 3, మేజర్ న్యూస్ :** పట్టణంలో బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంటరీ ఉద్యమి సభ్యత్వ నమోదు సమన్వయకర్త నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయిన బొమ్మిడి నారాయణ(నాయకర్) హాజరుకానున్నారు. సమయం,వేదిక: సాయంత్రం 04:00 గంటలకు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం, అద్దాల బజారు, జగ్గయ్యపేట.కావున నియోజకవర్గంలోని జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో పనిచేస్తున్న మండల, గ్రామవార్డు నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, సోషల్ మీడియా సభ్యులు,జనసైనికులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని ఆయన తెలిపారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించండి....

**ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరచిన ఎం.డి.వో**




**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన ఇంటి పన్ను, నీటి పన్నులను నూరు శాతం వసూలు చేయడం లక్ష్యంగా పనిచేయాలని ఎండిఓ జె.విమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంట్రపగడ గ్రామంలో మంగళవారం ఆమె స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటి పన్ను వసూలు కోసం ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. అనంతరం ఆ గ్రామంలో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సకాలంలో ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్ణీత సమయానికి పన్నులు చెల్లించి తగు రసీదులు పొందాలని ఆమె సూచించారు.

## పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం బైపాస్ రోడ్డులోని నారాయణపురం శివారులో వేంచేసి ఉన్న అభయ కాళిక దేవి దేవాలయంలో మంగళవారం ఉదయం పౌర్ణమి సందర్భముగా ఆలయ ప్రధాన అర్చకుడు బాబి, కొరపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 కలశాలతో హరిద్రం, పసుపు జలాలతో అమ్మవారికి అభిషేకం తదుపరి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అమ్మవారిని నిమ్మకాయల దండలతో అలంకరించి హారతులు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జుజ్జవరం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ గోవర్ధన కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం 56,779 రూపాయల చెక్కును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడి యూనియన్ నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రదర్శన

**పామర్రు మేజర్ న్యూస్:** శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులను విజయ వాడ ధర్నా చౌక్ వద్ద పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఓ.గంగాధర్ తీవ్రంగా ఖండించారు. దీనిని నిరసి స్తూ పామర్రు ప్రాజెక్ట్ కు చెందిన అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు మం గళవారం సిఐటియు కార్యాలయం నుండి పామర్రు నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ పామర్రు ప్రాజెక్ట్ లీడర్ కె.ఉమా రాణి మాట్లాడుతూ అంగన్ వాడిల డిమాండ్లను పరిష్కరించకపోతే వైయస్ జగన్ కు పట్టిన గతే మీ కూటమి ప్రభుత్వానికి పడుతుందని, ప్రభుత్వం దిగి వచ్చే వరకు నిరసనలు కొనసాగి తీరతాయని హెచ్చరించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.శ్రీదేవి, జి.ప్రేమలత, సిహెచ్.చిన్నారి, ఎస్. రాజేశ్వరి, జి.జ్యోతి ఉమా మహేశ్వరి, కొడాలి రమ్య, ఎం.అరుణ, నాగభవాని, భావిశెట్టి నాగలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్వాడీ అరెస్టులపై నిరసన



**బాపులపాడు, మార్చి 3, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్మికుల అక్రమ అరె స్టులను ఖండిస్తూ సీఐటీయు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్) బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జంక్ష న్‌లో సంఘీభావ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ కార్మికులను అర్ధరాత్రి సమయంలో అరెస్ట్ చేయ డం ప్రభుత్వం నిరంకుశ ధోరణికి నిదర్శనమని నేతలు ఆరోపించారు. కార్మి కుల న్యాయమైన డిమాండ్లపై స్పందించాల్సింది పోయి, అక్రమ అరెస్టులు చేయడం తగదని మండిపడ్డారు. విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన తెలి పిన కార్మికులను పోలీసులు అరెస్టు చేసి సత్తెనపల్లి, పెదవేగి తదితర ప్రాంతాలకు తరలించి ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. ఈ చర్యలను సీఐటీయు తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బేత శ్రీనివాసరావు, జిల్లా బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు రాజనాల సురేష్, మండల వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి అబ్దుల్ బారి, టౌన్ బిల్డింగ్ అధ్యక్షుడు వడ్డీ గిరిధర్, గౌరవ అధ్యక్షుడు చింత సూరిబాబు, ఎలక్ట్రిషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర గ్రహణంతో ఆలయాల మూసివేత




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** చంద్ర గ్రహణం నేపథ్యంలో మండలం లోని ప్రధాన ఆలయా లను మంగళవారం మూసివేశారు. దోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయాన్ని మూసివేసారు. ఉదయం పదిన్నర గంటలకు మూసిన దేవాలయం తలుపులను గ్రహణం వీడిన అనంతరం సంప్రో క్షణ చేసి సాయంత్రం ఏడున్నర గంటలకు తెరిచి భక్తులను దర్శ నానికి అనుమతించారు. అలాగే వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయాన్ని కూడా దేవస్థాన ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ఈఓ ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో మూసివేశారు. ఆలయాన్ని బుధవారం ఉదయం సంప్రోక్షణ పూజల అనంతరం తెరవనున్నట్లు వారు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించే సత్తా లేక అరెస్టులా..?

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యం




**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** విజయవాడ ధర్నా చౌక్‌లో సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్న అంగన్వాడీ నాయకులను సోమవారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు గన్నవరం ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చింతపల్లి పాపారావు భవనం నుండి వందలాది మంది అంగన్వాడీలు ప్రదర్శనగా బయలుదేరి గాంధీ చౌక్ మీదగా వెంకటేశ్వర థియేటర్ వరకు వెళ్లి అక్కడ నుండి తిరిగి పాత స్టేట్ బ్యాంకు నుండి చింతపల్లి పాపారావు భవనంనకు చేరారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు ఎ.కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వా డీలకు ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పరిష్కారం చేయాలని కోరడమే నేరమా అని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 42 రోజులు జరిగిన సమ్మె నేపథ్యంలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రతి శాసనసభ్యుడు అంగన్వాడీ సమస్యలు న్యాయమైనవని, మేము అధికారం లోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అంగన్వాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లను మోసం చేయడమే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 7వేల వేతనాన్ని 11,500 లకు పెంచారని కూటమి ఎమ్మెల్యేలు తప్పుడు ప్రకటనతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేక, కనీసం పోరాటం చేస్తున్న యూనియన్ లతో చర్చ జరపడానికి కూడా సాహసం చేయలేని కూటమి ప్రభుత్వం అర్ధరాత్రి అధికారులను రాయబారం పంపిన మీరు అర్ధాంతరంగా అరెస్టులు పర్వం కొన సాగించారని అన్నారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయవలసిన ప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచన లతో బాధితులైన అంగన్వాడీ మహిళలను, రాష్ట్ర ప్రజలను మోసం చేసే విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శ చేశారు. ఏది ఏమైనా సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా క్లస్టర్ కార్యదర్శి బేత శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు అంగన్వాడీ లకు సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు, అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకులు ఎం శాంతి, ఎం రమాదేవి, ఎ నాగలక్ష్మి, పుష్ప, రమాదేవి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ధర్నా...



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కనీస వేతనాల పెంపు గ్రాట్యుటీ, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తదితర సమస్యలపైకూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం కోసం విజయవాడ ధర్నా చౌక్ లో సోమవారం అంగన్వాడీ సిబ్బంది నిర్వహించిన మహా ధర్నాలో భాగంగా తెల్లవారుజామున సిబ్బందిని అరెస్ట్ చేయటంతో అరెస్టులకు నిరసనగా యూనియన్ పిలుపుమేరకు మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టు నిరసనగా మొవ్వ తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయడంతో నిరసన కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, కల్లుగీత సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు డి.రాజారత్నం, నాయకులు గంగాభవాని, సునీత, కనకదుర్గ, లక్ష్మి, జి పద్మజ, కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం మండల నాయకులు బొల్లా సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి కరీముల్లా, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

### అంగన్వాడీలను పోలీసు స్టేషన్లో నిర్బంధించడమేనా మహిళ సాధికారిత...సిఐటియు



**జగ్గయ్యపేట, మార్చి 04, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ జగ్గయ్యపేట ఎన్టీఆర్ సర్కిల్ లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా నిర్బంధించి అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిశించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, షేక్ గౌస్ మియా మాట్లాడుతూ అంగన్వాడీ లకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులో చేయడం అత్యంత దుర్మార్గమని తక్షణమే అరెస్టు చేసిన అంగన్వాడీ కార్యకర్తలను నాయకులను విడుదల చేయాలని అంగన్వాడీల న్యాయమైన కోరికలో భాగంగా జీతాల పెంపు రాష్ట్ర ప్రభుత్వం విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు నిరసన తెలియజేయడం జరిగింది. అంగన్వాడీలను నిర్బంధించడం అత్యంత పాసవిక చర్యని మహిళా సాధికారత అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం అంగన్వాడి మహిళలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సాధికారత ఎలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తక్షణమే పెరిగిన ధరలు పెరుగుతున్న ఖర్చులు ఇంటి అద్దెలు కరెంటు చార్జీలు పిల్లల స్కూల్ ఫీజులు నిత్యవసర వస్తువుల పెరుగుదల రీత్యా 9 సంవత్సరాల నుంచి ఎలాంటి జీతా లు పెంచకుండా వెట్టి చాకిరి చేస్తున్న అంగన్వాడీలకు తక్షణమే జీతాలు పెం చాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు కే.రవి, కే.వెంకటేశ్వర్లు,రామ్ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే కృష్ణ కె.వి.పి.ఎస్ జై. వెంకట్రావు, కె.రత్నాబాబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అల్లాబీ, టి.మధుకుమారి, సువర్చల, లక్ష్మి,నాగమణి, లీలామణి, లీలావతి, విజయలక్ష్మి, లక్ష్మీకాంతం, చల్లా కోటేశ్వరి లతా, ఉదయశ్రీ, కళావతి, ఖజాబీ,హసీనా తదితరులు పాల్గొన్నారు.

# నాటి సీఎం ఫోటోల ముద్రణతో కోట్లాది రూపాయలు ప్రభుత్వ నిధులు వృధా





**ఘంటసాల మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం వీ.రుద్రవరం గ్రామంలో 275 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు ఆస్తి అయిన భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై, వారి పొలం సరిహద్దురాళ్లపై తన ఫోటోలు వేసుకొని కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు వృధా చేశారని తెలిపారు. నాటి పాలనలో రైతుల్లో నెలకొన్న భయాందోళన తొలగించేందుకు కూటమి ప్రభుత్వం రైతులందరికీ నిబంధనల ప్రకారం ప్రభుత్వ రాజముద్ర లతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు. ధాన్యం సొమ్ము రైతు ఖాతాలకు 24 గంటల్లోనే జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ గ్రామంలో 185 మంది రైతులకు రూ.2,85,36,000లు ధాన్యం సొమ్ము సకాలంలో జమ చేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం పరంగా చూస్తే, ఈ గ్రామంలో ప్రతి నెల రూ.6,10,000లు పింఛన్ల రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 114 మంది విద్యార్థులకు రూ.14,82,000లు అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పరంగా చూస్తే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో ఈ గ్రామంలో రూ.8.50 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పరిపాలనలో ధ్వంసమైన ప్రధాన రహదారులను ప్రణాళికాబద్ధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి కీలకమైన పంటకాలువలు, డ్రైనేజీలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మరోవైపు పట్టిసీమను వినియోగించుకుంటూ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ బీ.విజయప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచులు యనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, బెల్లంకొండ అమలేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బెక్ చోరీ కేసులో ఆరు నెలల జైలుశిక్ష

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** బైక్ చోరీ కేసులో ఆరు నెలల జైలుశిక్ష పడింది. గుడ్లవల్లేరు ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ చెప్పిన వివరాల మేరకు గతేడాది నవంబర్ 11వ తేదీన ఉచ్చుల సాయిరాం అనే వ్యక్తి తన బైక్‌ను గుడ్లవల్లేరు రైల్వే స్టేషన్ పెట్టి తిరిగి సాయంత్రం వచ్చి చూడగా అది అక్కడ కనబడలేదని ఏఎస్ఐ జి.వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేశారు. ఆ కేసులో గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్.చంటిబాబు ముద్దాయిలైన ప్రేమశెట్టి రాంప్రకాష్, అబూబకర్‌ను అరెస్ట్ చేశారు. కేసులో ఎస్ఐ సత్యనారాయణ ఛార్జ్ షీట్ వేసి కోర్టు ఎదుట నిందితుల్ని హాజరు పరిచారు. కోర్టులో ఈ కేసులో ముద్దాయిలు ఇద్దరికీ జడ్జి అరుంధతి ఒక్కొక్కరికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించారని మంగళవారం ఎస్.ఐ సత్యనారాయణ తెలిపారు.

## స్వర్ణ పంచాయితీ యాప్‌తో పన్నుల వసూళ్లు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ పంచాయితీ యాప్ ద్వారా ఇంటి పన్నుల వసూళ్లను నిర్వహిస్తున్నట్లు గుడివాడ డీఎల్పీవో సంపత్ కుమారి అన్నారు. మంగళవారం కౌతవరంలోని ఇంటిపన్ను వసూళ్ల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. వివిధ గ్రామాల్లో దుకాణాల ట్రేడ్ లైసెన్సుల రెన్యూవల్, కుళాయిల, ఇంటి పన్నుల వసూళ్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారని ఆమె చెప్పారు. పెండింగ్ బకాయిల వసూళ్లపై గ్రామ పంచాయతీ సిబ్బందికి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుళాయి, హౌస్ ట్యాక్స్ చెల్లించన యెడల కుళాయిలకు డమ్మీలు వేయాలని పంచాయతీ అధికారులను డిఎల్పీవో సంపత్ కుమారి ఆదేశించారు. గ్రామ కార్యదర్శి బలగం వెంకటరమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డోకిపర్రు మహాక్షేత్రంలో కనుల పండువగా పుష్పయాగం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని స్వామి వారికి సోమవారం రాత్రి పుష్పయాగం కనుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల పర్యవేక్షణలో జరిగిన ఈ పుష్పయాగంలో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులతో మహిళా భక్తులు డోకిపర్రుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగిన పుష్పయాగంలో వెయ్యి కిలోలకు పైగా వివిధ రకాల పుష్పాలు వినియోగించారు. మహాక్షేత్రంలో ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా అలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారు సేద తీరేలా, ప్రతి రోజు పూజలు జరిగే సమయంలో ఎవరి వల్లనైనా... ఏవైనా చిన్న చిన్న దోషాలు జరిగిన పక్షంలో వాటి నివారణకు శ్రీ పుష్పయాగాన్ని ఏటా ఫాల్గుణ పౌర్ణమి రోజున డోకిపర్రు మహాక్షేత్రంలో నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ పుష్పయాగంలో పాల్గొన్న మహిళలకు సౌభాగ్యం ప్రాప్తించటంతో పాటు లక్ష్మీ కటాక్షం కలుగుతుందని ఆలయ ప్రధాన పూజారి పరాంకుశం శ్రీధర్ స్వామి వివరించారు. పుష్పయాగాన్ని వీక్షించిన, భాగస్వాములైన వారి కుటుంబాలు ధన, ధాన్యాలతో వర్ధిల్లుతాయని తెలిపారు. మల్లెలు, కనకాంబరాలు, చామంతులు, గులాబీల వంటి వివిధ రకాల పుష్పాలను శ్రీ పుష్పయాగంలో భాగంగా అమ్మవారికి సమర్పించారు. తొలుత 108 కలశాలతో మహాక్షేత్రంలో అభిషేకం నిర్వహించారు. పుష్పయాగం ఆరంభానికి ముందు దేవతామూర్తులతో పాటు యాగంలో వినియోగించే పూలను తిరుమాడ వీధుల్లో గ్రామంలో ఊరేగించారు. యాగంలో భాగంగా సుదర్శన హెదీమం, పూర్ణాహుతిని వేదపండితులు నిర్వహించారు.



## బాలయోగి చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ లో గల నియోజకవర్గ పి-4 కార్యాలయంలో మంగళవారం లోక్ సభ మాజీ స్పీకర్ స్వర్గీయ జి.యం.సి బాలయోగి చిత్రపటానికి స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పూలమాలవేసి నివాళులర్పించారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అట్టడుగున ఉన్న దళిత వర్గాలకు ఏ విధమైన చేయూత ఉంటుందో బాలయోగి అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, నాయకులు చాట్ల రమేష్, పానుగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంసీ బాలయోగి వర్ధంతి



మైలవరం మేజర్ న్యూస్ : మైలవరం లోని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో మంగళవారం లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ బాబు మాట్లాడుతూ బాలయోగి చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, మార్చి 03, మేజర్ న్యూస్ :** పట్టణంలో, బలుసుపాడు రోడ్డు లోని డా. బి.అర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కొండపల్లి సుజాత పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీసీ అధ్యక్షులు సుబ్బారావుకు ఎమ్మెల్యే పరామర్శ



**మోపిదేవి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని పుచ్చగడ్డలో టీడీపీ బీసీ సెల్ సీనియర్ నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటీవల సుబ్బారావు మాతృమూర్తి మాణిక్యం మృతి చెందగా ఆమె చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. మాణిక్యం మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# రైతుల ప్రగతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రైతుల ప్రగతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో మంగళవారం రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా పట్టాదారు పాసు పుస్తకాలపై రాజకీయ పార్టీల లోగోలు, పేర్లు, ఫోటోలను తొలగించి ప్రభుత్వ చిహ్నంతో నూతన పాసు పుస్తకాలను ప్రభుత్వం జారీ చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం1971 ప్రకారం రీసర్వే చేసిన గ్రామాలలో ఈ నూతన పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలోనే రైతుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లను చేసి వారి అభిమానాన్ని చూరగొందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాసు పుస్తకాలపై తమ ఫోటోలను ముద్రించుకుని పాసుపుస్తకాలను నిర్వీర్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన 278 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్, ఉయ్యూరు డివిజన్ ఇంచార్జి ఆర్డీవో శ్రీదేవి, జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణ కుమారి, తహసిల్దార్ సిహెచ్.నవీన్ కుమార్, ఎండిఓ వీర్ల సీతారామరాజు లతోపాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది, రైతులు, పలువురు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల భద్రతే సమాజ భవిష్యత్తు




**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల,బాలికల రక్షణ, భద్రతపై అవగాహన కల్పించేందుకు గన్నవరం వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణా జిల్లా ఎస్ పి. వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శక్తి బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, మత్తు పదార్థాల నివారణ, ర్యాగింగ్ ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం సి ఐ బండారు శివప్రసాద్, మహిళా ఎస్ ఐ లంక ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ.... విద్యార్థులను మత్తు పదార్థాలకు అలవాటు చేసి మానవ అక్రమ రవాణాకు గురిచేసే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని హెచ్చరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు. బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన సహాయ సంఖ్యలు 112, 181, 1098, 1930 గురించి వివరించారు. ఎస్ ఐ లంక ప్రశాంతి మాట్లాడుతూ ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షలను ధైర్యంగా, ప్రణాళికాబద్ధంగా ఎదుర్కోవాలని సూచించారు. ఉన్నత విద్య కోసం కళాశాలలకు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సహాయ నెంబర్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ జె.వి. లక్ష్మి, శక్తి బృందం పోలీసు సిబ్బంది ఆర్. ధర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాల పంపిణీ











**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలం పి.నైనవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏపీ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం తన ప్రచారం కోసం రైతుల పాస్ పుస్తకాలపై తన ఫోటోను ముద్రించుకున్నారని, అది ఆయన చేసిన పెద్ద తప్పని మండిపడ్డారు. 19 మంది ముఖ్యమంత్రులు, చివరకు బ్రిటీష్ కాలంలో భూ హక్కుల కోసం కృషి చేసిన థామస్ మన్రో లాంటి వారికి కూడా రాని ఇటువంటి దిక్కుమాలిన ఆలోచన జగన్ రెడ్డికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ తప్పును సరిదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు తిరిగి ప్రభుత్వ రాజముద్ర, వెనుక భాగంలో తెలుగు తల్లి చిత్రంతో కూడిన గౌరవప్రదమైన పాస్ పుస్తకాలను అందిస్తోందని తెలిపారు. పి.నైనవరం గ్రామంలో మొత్తం 467 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రస్తుతానికి 455 మందికి భూ సరిహద్దుల మ్యాప్‌లతో కూడిన కొత్త పుస్తకాలు పంపిణీ చేశామని అన్నారు. మిగిలిన రైతులకు కూడా రీ-సర్వే పూర్తి చేసి త్వరలోనే అందిస్తామన్నారు. విజయవాడ రూరల్ పరిధి లోని 9 గ్రామాల కోసం రామవరప్పాడులో సర్కిల్ కార్యాలయం కోసం ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డీసీపీ, ఎంఆర్ఓలను కోరానని, స్థలం గుర్తింపు కాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజకవర్గంలోని 9 గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి వీటిని విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేయడం ఒక్కటే మార్గమని, ఆ దిశగా కచ్చితంగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. నైనవరంలో కృష్ణ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన 10 ఎకరాల భూమి కేటాయింపుపై ఉన్న అడ్డంకులను తొలగించాలని ఎంఆర్ఓను ఆదేశించారు. భూమి అప్పగించగానే ఇక్కడ పీజీ సెంటర్ ప్రారంభించడానికి కృష్ణా యూనివర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని పీహెచ్‌సీ సెంటర్లలో బ్లడ్ టెస్టులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పి. నైనవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, యూనిట్ ఇంచార్జి షేక్ నబి, టిడిపి నాయకులు సాతులూరి కోటేశ్వరరావు, దావు హనుమంతరావు, బోనిగే వెంకటేశ్వరరావు, చప్పిడి రమేష్, నాగరాజు, పట్టపు వెంకటేశ్వరరావు, పోకల చిన్నబాబు, మొతుకూరి వీరయ్య, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ రెంటపల్లి శ్యామ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్ మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి తన నియామకంకు అన్ని విధాలుగా సహకరించినందుకు ఎంపీ శివనాథ్(చిన్ని)కు రెంటపల్లి శ్యామ్ ధన్యవాదాలు తెలిపారు. శ్యామ్‌ను ఎంపీ శివనాథ్ అభినందించారు. పదవికి వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు టిడిపి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్(చిన్ని) అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్, టిఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, టీఎన్‌టియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, విజయవాడ (గొల్లపూడి) మార్కెట్ యార్డు కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ యాదవ్, తూర్పు నియోజకవర్గ టిఎన్‌టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్, టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు కామా నరసింహారావు, టిఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్‌కుమార్, టిఎన్‌టీయూసీ నాయకులు కామా వెంకట నరసింహారావు, రెంటపల్లి నవీన్, గడ్డాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, మార్చి 3, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన లక్ష్మీ సుజాత గౌరవార్థం నిర్వహించిన కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వారి సతీమణి శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు శ్రీరాం చిన్న జయరాముడు (జయ) గ, వారి సతీమణి రత్న కూడా హాజరై ప్రిన్సిపల్ సుజాత ని శాలువాతో సత్కరించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తు నిర్మాణంలో గురుకుల పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సుజాత తమ పదవీకాలంలో పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసి, అనేక బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి మార్గదర్శకత్వం అందించి ఆదర్శ ప్రిన్సిపల్‌గా నిలిచారని ప్రశంసించారు. ఇటీవల ఆమెకు లభించిన "ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు" ఆమె సేవలకు నిదర్శనమని పేర్కొంటూ, ఇది జగ్గయ్యపేటకు గర్వకారణమని అభినందించారు. ఆమె భవిష్యత్ జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999